ప్రజాశక్తి
సోమవారం 2 జూన్ 2025 5 అనంతపురం

జెవివి సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలులో దగా..!

- సొమ్ముచేసుకుంటున్న వ్యాపారులు, దళారులు
- లబోదిబోమంటున్న వరిరైతు
- పట్టించుకోని అధికారులు

పొలంలో వరిధాన్యాన్ని తూకం వేసి ట్రాక్టర్‌లో లోడ్ చేస్తున్న దృశ్యం

వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి పక్కరాష్ట్రానికి తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి రొద్దం

ధాన్యం కొనుగోలులో దగా జరుగుతోంది. రైతన్నలు వరి నాటినప్పటి నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాలను అధిగమించి పంట పండిస్తే ధాన్యం విక్రయాలలో దగాకు గురి అవుతున్నారు. వ్యాపారుల చేతిలో అన్నదాతలు నలిగిపోతున్నారు. ఎంత నలిగిపోతున్నా చేసేది లేక నిస్సహాయ స్థితిలో తన పంటను వారికే విక్రయిస్తున్నాడు. రైతుల ఇబ్బందులను పాలకులు, అధికారులు తొలగించలేకపోతున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిర్దేశించిన ప్రకారం వరి ఒక సంచికి 70 కేజీలు ధాన్యం తూకం వేయాలి. అయితే రైతన్నలు శుద్ధి చేయలేదని, తేమ ఎక్కువగా ఉందన్న నేపంతో వ్యాపారస్తులు అదనంగా రైతుకు తెలిసిన విధంగానే 10 కేజీల వరకు ఎక్కువ తూకాలు వేస్తున్నారు. అంతటితో ఆగకుండా మొత్తం మూట గట్టి అన్నో ఎన్నో మిగిలిన వడ్లు కూడా లెక్కగట్టకుండా డబ్బులు చెల్లిస్తున్నారు. చేసేది లేక మరో మార్గం లేక ఇచ్చినంత తీసుకొని రైతులు మౌనంగా ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రైతులు నష్టపోతున్నది ఇలా...

మండల కేంద్రంలో ప్రస్తుతం వరి వార్పు పూర్తి అయింది. రైతులు తమ ఇంటి అవసరానికి కొన్ని తీసుకొని మిగిలిన ధాన్యాన్ని వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఒక్కొక్క బస్తా 70 కేజీలు తూకం అయితే వరి ధాన్యంలో తేమ శాతం ఎక్కువ ఉన్నదని మరో 10 కేజీలు ఎక్కువగా తూకం పెట్టి అదనపు భారం రైతులపై మోపుతున్నారు. మోసం జరుగుతున్నదని తెలిసినా కూడా రైతులు ప్రశ్నించలేని పరిస్థితి. వ్యాపారులు వద్దంటే అధాన్యానికి ధర ఉండదేమో అని మళ్లీ వ్యాపారులు రారేమోనని అనుమానం రైతులను వేధిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారస్తులు తమ ఆగడాలను కొనసాగిస్తున్నారు.

పక్క రాష్ట్రాలకు తరలి వెళ్తున్న వరి ధాన్యం

పక్క రాష్ట్రమైన కర్నాటక వ్యాపారులు ఆంధ్ర దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కర్నాటక, అనంతపురం తరలిస్తున్నారు. 80కేజీల వరిధాన్యం రూ. 1500 నుంచి 19వందల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు.

మొక్కజొన్న పంట కొనుగోలులోనూ దగా

మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు వ్యాపారస్తులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. మండల కేంద్రంలో అధిక శాతం మొక్కజొన్న పంట రైతుల పండిస్తున్నందున వ్యాపారులు తమ పంట పండించుకుంటున్నారు. రైతుల వద్ద వ్యాపారస్తులు 60 కేజీల మొక్కజొన్నలకి మూడు కేజీల వరకు అదనం వేసుకుని కొనుగోలు చేస్తున్నారు. అందులో మూడు కేజీలపై 200 గ్రాములు 300 గ్రాములు ఎటుబడితే అటు ఎడాపెడా వాయిస్తున్నారు. అయినా రైతులు చేసేది లేక వారికే విక్రయిస్తున్నాడు. రైతులకు వ్యాపారస్తుల ముందుగానే అప్పుగా డబ్బులు ఇచ్చి ఇక పంట ఎవరికి ఇవ్వకుండా, ధరలు కూడా అప్పుడు వారు నిర్ణయించిన ధరకే విక్రయించే విధంగా నిశ్చయించుకుంటున్నారు. దీంతో రైతులకు పెట్టుబడి కూడా అందలేక అప్పుల పాలవుతున్నారు. వ్యాపారస్తుల మాత్రం లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తున్నారు. గతంలో వ్యాపారస్తులు బాడుగకు వాహనాలు తీసుకుని కొద్దికొద్ది పంటను మాత్రమే తరలించేవారు. అప్పట్లో ప్రభుత్వం నిర్ణయించిన తూకం వేసేవారు. ఇప్పుడు 120 కేజీలకు గాను 6 నుంచి 7 కేజీలు అధికంగా ట్రూ కాలర్ వేస్తుండటంతో వ్యాపారులు, దళారులు బాగుపడుతున్నారు. ఇలా అదనంగా రైతులను నుంచి తీసుకున్న ధాన్యంతో ఒకేసారి లారీలతో తరలించి వాటిని కాటా పెట్టడంతో దాదాపు ఒక్కొక్క లారీకి లక్ష రూపాయల వరకు లాభాలు గడిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవటం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోసకారి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, రైతులు పండించిన పంటను ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యం

విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణమే జనవిజ్ఞాన వేదిక సభ్యుల లక్ష్యం కావాలని జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది సభ్యులు భాగస్వాములు అవడం ద్వారానే జెవివి అభివృద్ధి, లక్ష్యం సాధ్యమన్నారు. శాస్త్రీయ ఆలోచనలతో కూడిన సభ్యులను చేర్చుకోవడం పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. సమాజంలోని ఆశాస్త్రీయ భావాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం జెవివి అనేక సంవత్సరాలుగా కృషి చేస్తోందన్నారు. అందుకు అనేకమంది సభ్యులుగా చేరి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, కోశాధికారి మహమ్మద్ జిలానీ, నాయకులు రామిరెడ్డి, తిరుపాల్, ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోండి

డిఎంహెచ్‌ఓ ఇబి దేవి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటారని డిఎంహెచ్ఓ ఇబి దేవి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బుక్కరాయసముద్రం మండలం ఓపెన్ ఎయిర్ జైలులో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఓపెన్ ఎయిర్ జైల్ అధికారులు సిబ్బంది, ఖైదీలు యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఇలియాజ్ బాషా, సూపరింటెండెంట్ జైల్స్ రహమాన్, జైలర్ నాగరాజ్, మధుసూదన్‌రెడ్డి, చీఫ్ హెడ్ వార్డ్ దివాకర్, ఆయుష్ అధికారులు రామ్‌కుమార్, లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజా, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఇ గంగాధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సులభతరం కోసమే దుకాణాల్లో రేషన్ పంపిణీ

విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

ప్రజలకు సులభతరంగా రేషన్ సరుకులు అందిచేందుకు చౌకదుకాణాల్లోనే పంపిణీని ప్రారంభిస్తున్నట్లు విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు చౌకదుకాణాల్లో ఏర్పాటు చేసిన రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ రేషన్ పంపిణీలో ఎదురవుతున్న సమస్యలు తొలగించి మంచి చేయాలనే సదుదేశంతోనే పాత విధానాన్ని ఆచరణలో పెడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తహశీల్దార్ నాగరాజు, మున్సిపల్ వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వెంకటేశులు, మహబూబ్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

క్రీడా స్ఫూర్తితో మెరుగైన ఫలితాలు సాధించాలని విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలవ శ్రీనివాసులు తనయుడు భరత్ నిర్వహణలో కెసిఎల్-2 (ఎన్టీఆర్ ట్రోఫీ) కోసం ఆదివారం పట్టణంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలకు అనూహ్య స్పందన రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 200కుపైగా టీంలు పాల్గొంటున్నాయన్నారు. ఫైనల్ విజేతకు రూ.లక్ష నగదు బహుమతితో పాటు ఎన్టీఆర్ ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ క్రికెట్ లీగ్ నిర్వాహకులు కాలవ భరత్, టిడిపి నాయకులు వెంకటేశు లు, వేణు, రాజశేఖర్, రవి, కిరణ్, ప్రవీణ్, తిప్పేస్వామి, లోకేష్, ఆనంద్, క్రికెట్ జట్టు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులను అందజేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు, అధికారులు

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - బ్రహ్మసముద్రం

బ్రహ్మసముద్రం మండలంలో అప్పులబాధతో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, గ్రామస్తులు, మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని పడమటి కోడిపల్లి పంచాయతీ పొబ్బర్లపల్లికి చెందిన పెద్ద బోయ నాగరాజు(35) తనకున్న ఐదెకరాల వ్యవసాయ పొలంలో పంటల సాగుకు, బోరుబావుల తవ్వకానికి, కుటుంబ అవసరాలకు దాదాపు రూ. 10 లక్షల దాకా అప్పులు చేశాడు. ఓవైపు పంటలు సరిగా పండక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక మనోవేదనకు గురయ్యేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి దులానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య రోజా, ఇద్దరు కుమారులు అజిత్, దయానంద ఒక కుమార్తె అన్విత ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అనంతవెంకటరామిరెడ్డి

రక్తదానానికి యువత ముందుకు రావాలి

అడిషనల్ ఎస్పీ మల్లికార్జునవర్మ

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-అనంతపురం

అపోహలను వీడి యువత రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని అడిషనల్ ఎస్పీ మల్లికార్జునవర్మ, డిఎంహెచ్ఓ ఇబి దేవి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని కమలానగర్‌లో శ్రీధర్స్ సిసిఇ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి, క్షతగాత్రులు, గర్భిణులు, పలు రకాల రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్న వారికి అవసరమైన మేరకు రక్తం అందుబాటులో ఉండేలా సమిష్టి కృషి జరగాలన్నారు. ఈ సందర్భంగా 80 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త ఎలుగు సురేష్‌కుమార్, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి జీవన్, శ్రీధర్స్ సిసిఇ సంస్థ అధినేత శేషకుమార్, అరవింద్‌కుమార్, రెడ్‌క్రాస్ సంస్థ సిబ్బంది, శ్రీధర్స్ సంస్థ సిబ్బంది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో వోల్టేజ్ సమస్య పరిష్కారమైంది. ఆదివారం 33/11కెవి ఉపకేంద్రాన్ని అనంతపురం రూరల్ ఎడి రవిశంకర్, టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికారి శశాంక్ బాబు ప్రారంభించారు. సిద్ధరాంపురంలో విద్యుత్ ఉప కేంద్రం ఉన్నా అధిక లోడు ఉండడంతో నిత్యంలో వోల్టేజ్ సమస్య ఉందని మాజీ మంత్రి పరిటాల సునితమ్మకు రైతులు విన్నవించగా ఆమె విద్యుత్ శాఖ జిల్లా అధికారులతో మాట్లాడి సిద్ధరాంపురానికి ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హనుమంతప్ప చౌదరి, శ్రీనివాసులు, వన్నూరప్ప, ఆ క్కులన్న, పోతులూరి బాబునాయుడు, అమర్, రైతులు, నాయకులు, పాల్గొన్నారు

అభివృద్ధి ఏదీ..?

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి ఆదివారం నగరంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీలు, అనుబంధ సంఘాల్లోని నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తొలి సంతకాలతో వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛను అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించలేదనిఅనంతపురంలో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని పాతూరులో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం, పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లుతుందని విమర్శించారు.

జులై 15 వరకు వేరుశనగ విత్తుకోవచ్చు

వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వైవి. సుబ్బారావు

వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వైవి. సుబ్బారావు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఖరీఫ్ సీజన్ జూన్ నెల నుంచి ప్రారంభమైందని జూన్ 15 నుంచి జూలై 15 వరకు రైతులు వేరుశనగ విత్తనం విత్తుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.వి. సుబ్బారావు తెలిపారు. జిల్లాలో వర్షాధారమైన వేరుశనగ, కంది. ఉలవ. పెసర తదితర పంటల పైన రైతులు ఆధారపడి ఉన్నారు. ఏటా అతివృష్టి, అనావృష్టి వల్ల సాగుచేసిన పంటలు దెబ్బ తినడం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి చేతికి రాకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరగడం గిట్టుబాటు ధరలు లేకపోవడం కూడా వ్యవసాయంపై రైతులు అనాసక్తి చూపుతున్నారు. ప్రతిసారి ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురవడం పంటలు పెట్టడం ఆ తరువాత అతివృష్టి లేదా అనావృష్టితో మెట్ట వ్యవసాయం దెబ్బ తినడం పరిపాటిగా మారింది. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం ముందు నుంచే రుతు పవనాలు ప్రవేశించడం అదునులో వర్షాలు కురియడంతో రైతులు తమ భూములను దుక్కి దున్ని చదును చేసే పనులలో తల మునకలవుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వాతావరణ నిపుణులు ఈ ఏడాది వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సబ్సిడీ వేరుశనగ, కందులు పంపిణీ, విత్తన శుద్ధి తదితర అంశాలపై జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.వి. సుబ్బారావు ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖి ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న : జిల్లాలో సాగు భూమి ఎంత ఉంది? ఈ ఖరీఫ్ లో ఎంత సాగు చేయనున్నారు?

జవాబు : జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 2,22,950 హెక్టార్లు ఉంది ఈ ఏడాది వర్షాలు ఆశాజనకంగా ఉండడంతో దాదాపు 80 శాతం వేరుశనగ సాగు చేయవచ్చని భావిస్తున్నాము. అలాగే అంతర్ పంటలైన కంది, పెసర, ఉలవ, అలసంద తదితర పంటలు సాగు చేసే అవకాశం ఉంది.

ప్ర : జిల్లాకు విత్తన వేరుశెనగ ఎన్ని క్వింటాలు రానున్నాయి? ధర ఎంత? ఎప్పటినుంచి పంపిణీ చేస్తారు?లి

జ : వేరుశనగ విత్తన కాయలు జిల్లాకు 63, 918 క్వింటాళ్లు, కందులు 1275 క్వింటాళ్లు రానున్నాయి. ఇప్పటికే జిల్లాలోని రైతు సేవ కేంద్రాలకు విత్తన కాయలు చేరుతున్నాయి. 30 కేజీల కె6 రకం వేరుశనగ బస్తా ధర 2790 రూపాయలు కాగా, 40 శాతం సబ్సిడీ పోను 1674 రూపాయలు రైతులు చెల్లించాలి. కదిరి, లేపాక్షి రకం 30 కేజీల బస్తా పూర్తి ధర 2460 రూపాయలు కాగా సబ్సిడీ పోను రైతు వాటా క్రింద 1476 రూపాయలు చెల్లించాలి. అర ఎకరం వరకు ఒక బస్తా, ఒక ఎకరాకు రెండు బ్యాగులు, ఆ పైన ఉన్న రైతులకు మూడు బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేయడం జరుగుతుంది. రేపటి నుంచి రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవచ్చు. కందులకు ప్రభుత్వం ఇంకా ధర నిర్ణయించాల్సి ఉంది. వేరుశెనగ విత్తన కాయలు ఈనెల 6వ తేదీ నుంచి పంపిణీ జరుగ నుంది.

ప్ర : వేరుశనగ విత్తనం ఎప్పటి వరకు విత్తుకోవచ్చు? ఎరువులు ఎన్ని టన్నులు రానున్నాయి?

జ : వేరుశనగ విత్తనం జూన్ నెల 15 నుంచి జూలై 15 వరకు విత్తుకోవచ్చు. ఈ సమయాన్ని రైతులు మంచి అదునుగా భావిస్తారు. ఈ నెల రోజులలో ఎప్పుడైనా విత్తుకోవచ్చు. రైతు సేవా కేంద్రాలకు, సహకార సంఘాలకు 19 మెట్రిక్ టన్నుల ఎరువులు రానున్నాయి.

ప్ర : విత్తన శుద్ధి ఏ విధంగా చేసుకోవాలి?

జ : వేరుశెనగ విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి. కేజీ వేరుశెనగ విత్తనానికి విత్తన శుద్ధికి కార్బెండ్‌జిమ్ ఒక గ్రాము చొప్పున లేదా ట్రైచో డేర్మ కిలో విత్తనానికి ఐదు గ్రాములతో శుద్ధి చేసుకోవాలి. ఇలా విత్తన శుద్ధి చేయడం వల్ల వేరుశెనగకు వేరు పురుగును అరికట్టవచ్చు. అంతర్ పంటలుగా కందులు, పెసలు, అలసంద తదితర పంటలు పెట్టుకోవచ్చు. పూత దశలో వచ్చే వ్యాధుల నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేసుకోవాలి.

ప్ర : మీ శాఖలో సిబ్బంది కొరత ఉందా? రైతులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

జ : సిబ్బంది కొరత ఉంది ఆ పోస్టులు భర్తీకి ప్రభుత్వానికి నివేదించాము. రైతులు తమ భూములలో లోతుగా దుక్కి దున్నాలి. ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం సబ్సిడీ పైన విత్తన కాయలు అందజేస్తోంది. రైతులు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. విత్తనం విత్తిన తరువాత అధికారుల సలహాలు పాటిస్తూ పంటలను సంరక్షించుకోవాలి.

'సంహిత' మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, జిల్లా వైద్యాధికారి దేవి, వైద్యులు రవి శ్రీనివాస్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగరంలోని సాయినగర్ 3వ క్రాస్‌లో నూతనంగా నిర్మించిన సంహిత మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న అనంతపురం నగరంలో ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రులు రావడం సంతోషంగా ఉందన్నారు. మల్టీ స్పెషాలిటీ వైద్యసేవలు, ఆధునిక రంగులతో సంహిత వైద్యశాల ముందుకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రవిశ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘమైన వైద్య రంగ అనుభవంతో మల్టీ స్పెషాలిటీ సేవలు ముందుకు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఎంతో వైద్య అనుభవం ఉన్న వైద్యులు సృజన, శ్రీధర్, సుబ్బరాజు, నైమా, సి.జగదీష్ నేతృత్వంలో సంహిత ఆధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. ఆసుపత్రిలో అడ్వాన్సుడ్ ఐసీయూ, ఐసీసీయూ మార్గం లామినార్, సర్జికల్ ఆపరేషన్ థియేటర్లు, 24 గంటల అత్యవసర వైద్య సేవలతో 50 బెడ్ల వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, డిఎంహెచ్‌ఒ దేవి, బిజెపి నాయకులు లలిత్‌కుమార్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు అక్బర్ సాహెబ్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి డైరెక్టర్ దాదాగాంధీ, జీఎస్ ప్రసాద్, మోహన్ జార్జ్, మాథ్యూస్ జార్జ్, జవహర్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ సి.చంద్రశేఖర్‌రెడ్డికి సన్మానం

చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న చిట్టెంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, జెడిఎ కార్యాలయ అధికారిణి సుజాత, సూపరింటెడెంట్ బాలాజీనాయక్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, రహంతుల్లా, రాజగోపాల్, రాజలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ నరసింహా, రామలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION); DHONE.
I.P. NO. 7/2025

CHADIVE KRISHNA REDDY. ...PETITIONER/DEBTOR

Vs.

K. RAJASEKHAR AND OTHERS. ...RESPONDENTS/CREDITORS

RESPONDENTS:

1.K.RAJASEKHAR, Age: 50 years, S/o.Not known, Hindu, Business, R/o.DCMS Road, Kamala Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 98487 84140.

2.NARASIMHA REDDY, Age 46 years, S/o.Not known, Hindu, Business, R/o.Water Plant, Yerranela Kottala, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99664 09504.

3.SINDHUJA, Age: 35 years, W/o.Not known, Hindu, Business, R/o.H.No.7-122-3, Near New Bus Stand, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile :81422 27640.

4.PARVATHI, Age 40 years, W/o.Gopal Reddy, Hindu, Business, R/o.H.No.9-19-2-3, Ganesh Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 94414 69171.

5.SOUJANYA, Age: 45 years, W/o.Not known, Hindu, Business, R/o.H.No.40-22A, Gandi Nagar, Bellary, Bellary Dist. Mobile: 99019 42745.

6.RAMI REDDY, Age: 45 years, S/o. Not known, Hindu, Business, R/o.H.No.3-2-5, Lakshmi Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99899 88918.

7.PARADESH, Age: 40 years, S/o.Not known, Hindu, Business, R/o.No.9, Greenway Venture, H.L.C. Colony, Near III Town P.S., Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 95819 65255.

8.SRINIVASULU, Age: 42 years, S/o.Not known, Hindu, Business, R/o.H.No.13-12-1, Rayadurgam (T) & (M), Anantapur Dist. Mobile: 90140 69310.

9.AKBAR, Age: 50 years, S/o.Not known, Hindu, Forest Department, D.R.D.A. Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99630 38866. Office,

10.SURAJ, Age: 35 years, S/o.Not known, Hindu, Business, R/o.H.No.7-2-3, Tadipatri (T) & (M), Anantapur Dist. Mobile: 90321 87071.

11.JYOTHI, Age 40 years, W/o.Madhu Sudhan, Hindu, Business, R/o.H.No.13-27-41, Kamala Nagar, Dollar Computers Systems, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 95536 73295.

12.RAVINDRA REDDY, Age: 45 years, S/o.Not known, Hindu, Masters College, Bairav Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 63036 29885.

13.SRIRAMA MURTHY, Age 50 years, S/o.Not known, Hindu, Water Plant, Papampeta, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99850 79055.

14.BHARGAVI, Age: 30 years, W/o.Srinivasa Raju, Hindu, Dollars Shop, Ashok Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 93906 33231.

15.FIAZUDDIN, Age 50 years, S/o.Not Known, Muslim, Shoe Mart, Subash Road, Near Saptagiri Circle, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile : 98492 82555.

16.BALA BHASKAR, Age: 52 years, S/o.Not known, Hindu, Principal Masters College, Bairav Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99490 76309.

17.SURENDAR REDDY, Age 46 years, S/o.Not Known, Hindu, Deeksha Junior College, Near T.V. Tower, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile : 94936 03027.

18.MADAN REDDY, Age: 42 years, S/o.Not Known, Hindu, Business, R/o.H.No.1-22-30, 1st Road, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 99850 14183.

19.MANASA, Age: 45 years, D/o.Vijaya Lakshmi, Hindu, Business, R/o. Vasavi Bangle Stores, Road No.2, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 93476 21827.

20.USHA, Age: 43 years, D/o.Vijaya Lakshmi, Hindu, Business, R/o. Vasavi Bangle Stores, Road No.2, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 93476 21827.

21.YASWANTH KUMAR, Age 50 years, S/o.Not Known, Hindu, Business, R/o.H.No.17-12-3, Kamala Nagar, Near Kokila Music Centre, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 63610 47919.

22.VENKATESWARLU, Age 55 years, S/o.Not Known, Hindu, Business, R/o.Sai College, Sharada Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile : 80749 97075.

23.SURESH KUMAR, Age: 49 years, S/o.Not Known, Hindu, Business, R/o.Near New Bus Stand, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 79816 88588.

24.SANTOSH, Age 45 years, S/o.Not Known, Hindu, Masters College, Bairava Nagar, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 93917 55853.

25.SAI, Age: 35 years, S/o. Not Known, Hindu, Business, R/o.Siddartha Degree College, Girish Towers, Anantapur (T) & (M), Anantapur Dist. Mobile: 96666 02634.

అనంతపురం జిల్లా, అనంతపురం మండల, అనంతపురం గ్రామ ప్రజలకు తెలియుజేయటం ఏమనగా పై ఐ.పి. నెంబరు 07/2025 అర్జీదారు సి.క్రిష్ణారెడ్డి S/o. వీరారెడ్డి డోన్ గ్రామ నివాసి అయిన అతను వ్యాపారంలో వచ్చిన నష్టముల వలన తనను దివాలా దారునిగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు (ఐ.పి.పిటిషన్‌ను) చేసినాడు. ఇందుపైన ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 16-06-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 16-06-2025

ADVOCATE FOR PETITIONER
Sri G. SESHASAYANA RAO,
Sri D.V. RANGA REDDY,
Sri M. SREERAMULU,
ADVOCATES, DHONÉ,
NANDYAL DIST.

గిరిజన సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని జిఎస్‌ఎస్ కార్యాలయంలో గిరిజన సక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పేస్వామినాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ధనుంజయ్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాయలసీమ జిల్లాల అధ్యక్షునిగా సార్యానాయక్, అనంతపురం జిల్లా అధ్యక్షునిగా బాబునాయక్, కంబదురు మండల అధ్యక్షులుగా సూర్యానాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె రాజు, మల్లిపల్లి వెంకటరమణ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల ధర్నాకు తరలిరండి

ఉరవకొండ : కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ధర్నాకు నియోజకవర్గ వ్యాప్తంగా కౌలు రైతులందరూ తరలిరావాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్, వెంకటేశులు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేయాలని, కార్డులు ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలని, కౌలు రైతులు సాగుచేసిన పంటలను వారి పేరు మీదనే ఈ క్రాప్ నమోదు చేసి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

'సమైక్యత యాత్ర' పోస్టర్లు విడుదల

శింగనమల : మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై సమైక్యత యాత్ర'కు సంబంధించిన పోస్టర్లను ఆదివారం మండలంలోని నిదనవాడలో సిపిఎం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, లక్ష్మీపతి, మేకల పెద్దన్న, హేమంత్ రాజు, సునీల్, వినయ్, సూర్యప్రకాష్, సుంకన్న, కొండారెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం : నగర సమీపంలోని శిల్పారామంలో ఆదివారం పలు సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డాన్స్ మాస్టర్ ఆది, ఆర్య ఆది డాన్స్, ఫిట్నెస్ అకాడమీ బృందం జానపద, సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించినట్లు శిల్పారామం పరిపాలన అధికారి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

గూగూడు ఉత్సవాలపై 3న సమావేశం

నార్పల : గూగూడు కుళ్లాయిస్వామి బ్రహోత్సవాల నిర్వహణపై మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈనెల 3వతేదీన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సాకేతపురం శోభ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరుకానున్నట్లు తెలిపారు.

సభ్యత్వాల కిట్లు పంపిణీ

యాడికి : మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ దశాబ్ద కాలం పాటు జనసేన జెండా పట్టి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కష్టపడిన జనసైనికుల బాగోగులు, కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా జనసేన ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక మంచి ఆలోచనతో సభ్యత్వ తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్, యాడికి ఉపాధ్యక్షులు జాకీర్, శివకుమార్, ప్రధాన కార్యదర్శులు మదుఆచారి, గుండ్ల శివ, పప్పు వెంకటేష్, నరేష్, దస్తగిరి, బాబు, క్రియాశీలక సభ్యులు, జనసైనికులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్ బదిలీ

గోవిందనాయక్

అనంతపురం సిటీ : జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్ కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప జిల్లాలో పని చేస్తున్న ఎసి వెంకటేశులుని అనంతపురానికి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రేషన్ పంపిణీపై నిఘా వ్యవస్థ

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రేషన్ సరుకులను పరిశీలిస్తున్న అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

ఇక నుంచి రేషన్ పంపిణీపై గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పాత పద్ధతిలోనే రేషన్ పంపిణీని ప్రారంభించారు. ఇందులో భాగంగా హౌసింగ్ బోర్డులో ఉన్న 91, హమాలీ కాలనీలోని 96, నాయక్‌నగర్‌లోని 38వ రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఇందులో రేషన్ పంపిణీ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఇంటి వద్దకే రేషన్ అంటూ ఎండియు వాహనాలను తీసుకొచ్చి రూ.1600 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రజా సొమ్మును పక్కదారి పట్టిస్తూ ఎక్కడా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేయకుండా ప్రజలను అవస్థలకు గురిచేశారన్నారు. అంతేగాకుండా ఎప్పుడు రేషన్ వస్తుందో తెలియక చాలామంది పనులు మానుకుని ఇంటి వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలా రేషన్ పంపిణీ చేయకుండా పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్న వైనాన్ని కూడా కూటమి ప్రభుత్వం వచ్చాక బయటపెట్టిందన్నారు. ఈ విధానంలో మార్పు రావాలని అక్రమ బియ్యం ఎగుమతులకు చెక్ పెట్టడమే కాకుండా పాత విధానంలో రేషన్ విధానాన్ని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇకనుంచి నెలలో 15 రోజులు పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్ద రేషన్ ఇస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడైనా రేషన్ పంపిణీ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల కేంద్రంలో రేషన్ దుకాణంలో చేపట్టిన రేషన్ పంపిణీని తహశీల్దార్ మునివేలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 38 రేషన్ షాపులు ఉన్నాయన్నారు. ఇందులో నడవలేని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల ఇళ్ల వద్దకే డీలర్లు వెళ్లి సరుకులు అందజేయాలన్నారు. ప్రతినెలా 1వతేదీ పంపిణీని ప్రారంభించి 15వతేదీ వరకూ కొనసాగించాలని సూచించారు. అంతేగాకుండా తూకాలను సక్రమంగా వేయాలన్నారు. అలాకాకుండా ఎక్కడైనా ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి కన్వీనర్ బలరామ్‌రెడ్డి, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ కొత్తపల్లి మల్లికార్జున, డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు మోహన్, డీలర్ మైలాపూర్ తిప్పయ్య, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

శింగనమల : మండలంలోని గుమ్మేపల్లిలో చేపట్టిన రేషన్ పంపిణీలో టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, సర్పంచు డేగల లలితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకూ రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ డేగల సరోజ, డేగల శ్రీనివాసులు, లక్ష్మీరెడ్డి, కురువ శేఖర్, బెస్త రంగనాయకులు, కురువ ప్రకాష్, శ్రీరాములు, గుండె వెంకటేష్, డేగల ఓబులేష్, పెద్ద దస్తగిరి, బెస్త అంకన్న, డేగల మధు, డేగల హరీష్, కిరణ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

4న నార్పలలో 'వెన్నుపోటు దినం'

భారీగా తరలిరండి - శింగనమల సమన్వయకర్త శైలజానాథ్

సమావేశంలో మాట్లాడుతున్న శైలజానాథ్

ప్రజాశక్తి-శింగనమల

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 4వతేదీన నార్పల మండల కేంద్రంలో 'వెన్నుపోటు దినం' నిర్వహించనున్నట్లు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంపై మంత్రి నారా లోకేష్ అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. రెడ్‌బుక్ పేరుతో వైసిపి నాయకులు, కార్యకర్తలను భయపెట్టిస్తే భయపడడానికి ఎవ్వరూ లేరన్నారు. రెడ్‌బుక్ టిడిపిని ముంచుతుందన్నారు. వైసిపి నాయకులను భయపెట్టాలనే తెనాలిలో నడిరోడ్డుపై యువకులను పోలీసులతో కొట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రజల కోసం ఎంతదూరమైన వెళ్తామన్నారు. అధికారం కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మహానాడులో చెప్పిన శాసనాలతో టిడిపి మరోసారి మోసం చేసేందుకు యత్నిస్తోందన్నారు. ఇకపోతే అధికారాన్ని అడ్డం పెట్టుకుని నియోజకవర్గంలో వైసిపి ఫ్లెక్సీలను చింపడం దారుణమన్నారు. అదే మేము చింపితే చెప్పుకోడానికి ఏమీ ఉండదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని, కక్షపూర్తి రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ నార్పలలో చేపట్టనున్న వెన్నుపోటు దినంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం ఏయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అహ్మద్, పులప్రసాద్, బాషా, చాగంటి గురుమూర్తిరెడ్డి, నిదనవాడ అమర్నాథ్‌రెడ్డి, దాసరి వెంకటరమణ, ఆటో భాస్కర్‌రెడ్డి, పోతురాజుకాలువ నాగన్న, చింతకాయల శ్రీనివాసులు, ఎస్పీ నారాయణరెడ్డి, శ్రీనివాసులునాయక్, అబ్దుల్లా, ఆటో రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

గార్లదిన్నె : అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అమలు చేయకుండా సాగిస్తున్న కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక మొహం చాటేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 4న నార్పలలో నిర్వహించనున్న వెన్నుపోటు దినంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, బచ్చలన్న, షేక్షావలి, తాటిరెడ్డి, అట్టే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో వైసిపి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ అంటూ ఎన్నికల ముందు కూటమి ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది అయినప్పటికీ వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు భృతి, విద్యార్థులు, మహిళలకు ప్రోత్సాహకాలు వంటికి నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి ప్రజలను మభ్య పెట్టారన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలపై రూ.15,800 కోట్ల భారాన్ని మోపారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించాలన్నారు. రోజులో కొంత సమయం, వారంలో కనీసం రెండు రోజులు పార్టీ కోసం పని చేయాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నందున ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఇకపోతే స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎన్నికల ముందు సెల్ఫీ ఛాలెంజ్ పేరిట అనేక పోస్టులు మీడియా ద్వారా చేసి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా వాటిని పట్టించుకోలేదన్నారు. తాము కూడా త్వరలో కాలువ శ్రీనివాసులు వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఆయా వైఫల్యాలను నిరసిస్తూ ఈనెల 4వతేదీన చేపట్టనున్న కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామాంజనేయులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం

పురస్కారాలతో పద్మశాలి విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన పద్మశాలి విద్యార్థులకు ఆదివారం నగరంలోని మార్కండేయ స్వామి కళ్యాణ మండపంలో ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నగర అధ్యక్షులు దేవరకొండ నరసింహులు, ప్రధాన కార్యదర్శి గోరంట్ల చలపతి, ధర్మకర్త బోడా సోమశేఖర్, ఎపి పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మెరువ శ్రీనివాసులు (విజ్ఞాన్ స్కూల్స్ అధినేత), అవ్వారు గురు వంశీకృష్ణ, విజయరామరాజు, గోరంట్ల శ్రీనివాసులు, రాజా రంగయ్య, దేవిరెడ్డి తిమ్మప్ప, జానపాటి సత్యనారాయణ, కొంతం శివరుద్ర, తాడూరు చంద్రశేఖర్, శీలా వెంకట స్వామి, గుర్రం యుగంధర్, దేవిరెడ్డి రాము, వేల్పుల సాయి, కాలువ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌ఐ ఈశ్వరయ్యకు సన్మానం

ఘనంగా సత్కరిస్తున్న పోలీస్ సిబ్బంది

ప్రజాశక్తి-కణేకల్లు

కణేకల్లు ఎఎస్‌ఐ ఈశ్వరయ్య విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నాగమధు అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ మాట్లాడుతూ ఎఎస్‌ఐ ఈశ్వరయ్య ప్రజలతో మంచి సంబంధాలు కలిగి మంచి వ్యక్తి అన్నారు. ఎలాంటి సంఘటనలనైనా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పరిష్కరించేవారన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాల్ ఎస్ఐ నబిరసూల్, డి.హీరేహాల్ ఎస్ఐ గురుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల వసతిగృహం ప్రహరీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి వార్తకు స్పందన

కొనసాగుతున్న ప్రహరీ పనులు

నార్పల : మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. వసతి గృహానికి ప్రహరీ పడిపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను వివరిస్తూ 'ప్రహరీ లేక భయం భయంగా విద్యార్థినులు' అని ప్రజాశక్తి దినపత్రికలో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక ఎస్సీ హాస్టల్‌కు దుగుమర్రి రోడ్డు వైపు నిర్మాణ పనులను ప్రారంభించారు. వేసవి సెలవులు ముగిసి హాస్టల్ ప్రారంభించేలోపు ప్రహరీ పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

3 నుంచి క్విజ్‌పోటీలు

యల్లనూరు : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 3 నుంచి 6వతేదీ వరకూ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వాసుదేవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా వ్యాసరచన, షార్ట్‌ఫిలిం, మిమిక్రీ, ఫొటోగ్రఫీ, జనరల్ నాలెడ్జ్, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

యల్లనూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని యథాతథంగా నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ శేషారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

21న 40వేల మందితో యోగా

కళ్యాణదుర్గం రూరల్ : ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న స్థానిక ప్రజావేదికలో 45వేల మందితో యోగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో రికార్డు స్థాయిలో యోగాలో పాల్గొననున్నట్లు తెలిపారు. అదేస్ఫూర్తితో కళ్యాణదుర్గంలో 40వేల మందితో యోగా చేయన్నుట్లు తెలిపారు.

న్యాయం చేయాలని వినతి

రాయదుర్గం : ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి అనంతరం తనను మోసం చేశాడని ఓ యువతి వాపోతోంది. నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలో ఉన్న ఓ గ్రామానికి చెందిన యువతి అదే గ్రామానికి చెందిన సురేష్‌తో మూడేళ్లుగా ప్రేమలో ఉంది. తన పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఇప్పుడు అడిగితే తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదని మాట తప్పాడని వాపోయింది. ఈ నేపథ్యంలో బాధితురాలు తనకు న్యాయం చేయాలని సురేష్ ఇంటి ముందు ఆందోళనకు దిగింది. సురేష్‌ను అతని కుటుంబ సభ్యులు దాస్తున్నారని, ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోందని.. కుటుంబ సభ్యులను నిలదీస్తే డబ్బు పారేస్తాం మర్చిపోమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరుతోంది.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తాయి రాజశేఖర్


రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

రాయదుర్గం : పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తాయి రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం అధ్యక్ష పదవికి పోటాపోటీగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికలో జయంతి సురేష్‌కి 257, తాయి రాజశేఖర్‌కి 351 ఓట్లు పోలు కావడంతో 94 ఓట్ల మెజారిటీతో రాజశేఖర్ ఎన్నికయ్యారు. తనను ఎన్నుకున్న ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

యోగాసనాలపై చిన్నారులకు శిక్షణ

యోగాపై శిక్షణ ఇస్తున్న యోగా గురువులు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ఆధ్వర్యంలో చిన్నారులకు యోగాసనాలపై ఆదివారం శిక్షణ ఇచ్చారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు వివేకానంద యోగా కేంద్రం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో ఆసనాలను వేయించారు.

పూర్వ విద్యార్థుల కలయిక

పుట్లూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95లో పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ఇందులో భాగంగా అప్పట్లో చదువులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తర్వాత ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, స్కూల్ హెచ్‌ఎం విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

5న మోడల్ డీఎస్సీ అభ్యర్థులకు బహుమతులు

కళ్యాణదుర్గం రూరల్ : ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఈనెల 5న ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు బద్దేనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆర్‌డిఒ వసంతబాబు హాజరుకానున్నట్లు తెలిపారు.

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య

యాడికి : మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన తిరుపతయ్య భార్య పామిశెట్టి ధనలక్ష్మి (35) ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో పైకప్పునకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన చుట్టుపక్కల స్థానికులు వెళ్లి రక్షించే లోపే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు.

ఘర్షణలో ముగ్గురికి గాయాలు

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని తిమ్మంచెరువు గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్న ఘర్షణలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగరాజు, ఓబులేసు, మనోజ్, వారి కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరుపై దాడికి దిగారు. దీంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీరలించారు. మనోజ్ పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో మెరుగైన వైద్య కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగేంద్రప్రసాద్ వెంటనే గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసి దాడికి కారణాలను విచారిస్తున్నారు.

నిందితుడు అరెస్టు

రాయదుర్గం : రాయదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని డి.హీరేహాల్ మండలం పాతహడగలి గ్రామం వద్ద ఆదివారం ఓ వ్యక్తిని అరెస్టు నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డి.హీరేహాల్ ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి సిబ్బందితోపాటు హడగలి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న కోనాపురం గ్రామానికి చెందిన బోయ గంగన్న పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకుని విచారించినట్లు తెలిపారు. అయితే నిందితుడి వద్ద నాటు తుపాకీతోపాటు నల్లమందు ఉన్నట్లు గమణించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటితోపాటు మోటార్ సైకిల్‌ను కూడా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వెంకటరమణ, ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.